ఆలయాల అభివృద్ధికి సర్కార్ కృషి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 19: ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామి, ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట అంబ భవానీమాత దేవాలయాల అభివృద్ధిలో భాగంగా చౌడమ్మ గుట్ట వీరాంజనేయస్వామి దేవాలయానికి రూ. 40లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎలికట్ట అంబ భవానీమాత దేవాలయ అభివృద్ధికి రూ. 5లక్షలను అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజు, సభ్యులకు అందజేశారు. అదే విధంగా చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన వెంకటేశంఅరుణ దంపతులు తమ కుమారుడు ఆకుల రాఘవేందర్ జ్ఞాపకార్థం రూ. 10లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విశాల, లతశ్రీ, కృష్ణవేణి, మాజీ చైర్మన్ విశ్వం, మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, చెన్నయ్య, బాల్‌రాజ్, రఘుమారెడ్డి, శ్రీశైలం, వెంకటేశం, యాదయ్య, శ్రీనివాస్, శ్రీను, రమేశ్, పెద్ది రామ్మోహన్, రాజేశ్, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

షాద్‌నగర్‌రూరల్ : విద్యార్థులు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ షాద్‌నగర్ జోన్ ఆధ్వర్యంలో ఆదివారం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వారికి సొంత ఖర్చులతో దుస్తులు, రవాణా ఖర్చులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, బాల్‌రాజు, ఎంఈవో మనోహర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చెక్కును ఆలయ కమిటీకి అందజేస్తున్న దాత వెంకటేశం

నేడు దసరా సమ్మేళనం

ఆదిబట్ల, అక్టోబర్ 19: నేడు ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు ప్రమిద గార్డెన్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల దసరా సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమ్మేళనం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని కోరారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

యాచారం : బొంగుళూర్‌గేట్ ప్రమిద కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తదితర ముఖ్యనాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదుగాలి

మొయినాబాద్, అక్టోబర్19: విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదిగి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే స్థాయిలో స్థిరపడాలని ఏటీఎస్ గ్రూప్ కంపెనీ సీఈవో ఆర్యన్ శ్రీనివాస్ రాజ్‌పుత్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న అరిస్టాటిల్ పీజీ కళాశాలలో ఎంబీఏ పూర్తి చేసిన పట్టభద్రులకు శనివారం పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంబీఏలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో ర్యాంక్ సాధించిన టి.బాన్సీ, ద్వితీయ స్థానంలో నిలిచిన వి.మానసకు బంగారు పతకాలతోపాటు నగదు బహుమతి అందించారు. అదే విధంగా కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వై మహేశ్వరి, జే సంగీతలకు బంగారు పతకంతో పాటు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఎంఎన్ నర్సయ్య, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎల్లమయ్య

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 19: మున్సిపాలిటీ పరిధి కుత్బుల్లాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా కొండ్ర ఎల్లమయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, బి.లావణ్యగౌడ్, ఎం.కృష్ణ, బి.దేవేందర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌తోపాటు డైరెక్టర్లతో దేవాదాయశాఖ అధికారులు శనివారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పండుగల జయశ్రీ, వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి తదితరులు ఆలయ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవిడి గీతారెడ్డి, అనుపమరెడ్డి, కృష్ణారెడ్డి, రాజేందర్, హరిశంకర్, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్, నాయకులు విజయ్‌శేకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, సుప్రసేనారెడ్డి, జగన్, నర్సింగ్ అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్ (తలకొండపల్లి), అక్టోబర్ 19 : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండీ షకీల్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించాడు. అనంతరం బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌యాదవ్ రూ.3వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.3వేలు అందజేశారు. అదే విధంగా మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాలె ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించి, ట్రస్ట్ తరుపున రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ముజీబూర్ రెహమాన్, నాయకులు గోవర్ధన్‌గౌడ్, దస్తగిరి, అభిలాష్‌గౌడ్, పరంధాములు, యాదయ్య, రవి, సాయి, జగన్ పాల్గొన్నారు.

'ఆలయాల జోలికి వస్తే ఊరుకునే బిలేదు'

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 19 : ఆలయాల జోలికి వస్తే ఊరుకునేదిలేదని శంషాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్ హెచ్చరించారు. శనివారం హిందువుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత అమ్మవారి చేయి విరగ్గొట్టిన దుండగులు, సికింద్రాబాద్‌లోని ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కౌన్సిలర్ మేకల వెంకటేశ్, నాయకులు జంగయ్య, జ్ఞానేశ్వర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

షాబాద్, అక్టోబర్ 19: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని షాబాద్ మండల పశువైద్యాధికారిణి స్రవంతి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్, షాబాద్ గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పాడి పరిశ్రమను పోషించుకుని జీవనం సాగించే రైతులకు మంచి ఆదాయం ఉంటుందని తెలిపారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏడాదిలో రెండు విడతలు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది బలరాం, శ్రీకాంత్, బాల్‌రాజ్, రాణి పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరి

మొయినాబాద్ :పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యంపై పాడి రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పశుపోషణలో జాగ్రత్తలు పాటించాలి

కడ్తాల్ : పశు పోషణలో పాడి రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారి భానునాయక్ అన్నారు. శనివారం మండలంలో వివిధ గ్రామాలు, తండాల్లోని 550 పశువులకు, వైద్య సిబ్బంది గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశు వైద్య సిబ్బంది నాలుగు బృందాలు ఏర్పడి, మండలంలోని పశువులకు టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేశ్, మల్లేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

షాబాద్‌లో పశువుకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న డాక్టర్ స్రవంతి

దివ్యాంగుల పింఛన్‌ను వెంటనే పెంచాలి

వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

యాచారం, అక్టోబర్19: అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పదినెలలు దాటినా మాట నిలబెట్టుకోలేదని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని దివ్యాంగుల భవనంలో శనివారం దివ్యాంగులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వానికి దివ్యాంగులపై చిత్తశుద్ధి ఉన్నా ఎన్నికలముందిచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. దివ్యాంగుల పింఛన్‌ను వెంటనే రూ.6016కు, వృద్ధులు, వితంతువుల పింఛన్ రూ.4016కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో ఇబ్రహీంపట్నంలో 5000 మంది దివ్యాంగులతో జిల్లా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వీహెచ్‌పీఎస్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా కరంటోత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ సలీం, ప్రధాన కార్యదర్శులుగా యాచారం జంగయ్య, బాల్‌రాజ్, యాదయ్య, సహాయ కార్యదర్శులుగా పాండు, శంకర్, మైసయ్య, సతయ్య, వెంకటేశ్, వెంకటేశ్, బిక్కునాయక్ సంజీవ, ప్రచార కార్యదర్శులుగా నాగరాజు, భానుప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

యాచారంలో సైకిల్ పెట్రోలింగ్ ద్వారా మహిళలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

యాచారం, అక్టోబర్19: మండల కేంద్రంలో శనివారం సాయంత్రం యాచారం పోలీసులు సైకిల్‌పై పెట్రోలింగ్ నిర్వహించారు. బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులు, విద్యార్థినులకు దొంగతనాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..దొంగతనాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బస్టాండ్‌లో దొంగతనాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు గొలుసు దొంగతనాలు, మొబైల్ ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతారన్నారు. ఎవరైనా అనుమానంగా కనిపించినా, ఎవరైనా దొంగతనానికి పాల్పడినా వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, రాధిక, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుపై నేడు చేవెళ్లలో నిరసన

చేవెళ్లటౌన్, అక్టోబర్ 19: రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసాని నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నేడు చేవెళ్లలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ నేడు చేవెళ్ల మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎకరానికి 15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రైతులను దగాచేస్తున్న కాంగ్రెస్ సర్కార్

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతుబంధు రూ.15వేలతో పాటు రైతుభరోసా కల్పిస్తామన్న కాంగ్రెస్ నాయకులు చే తులు ఎత్తివేయడంతో బీఆర్ఎస్ నాయకులు శనివారం శంషాబాద్ పట్టణంలోని జిల్లా కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నగండు రాజేందర్, వెంకట్‌రెడ్డి, గుంటి చరణ్, పాడపతి పరమేశ్వరి, రాచమల్ల రమేశ్, హరికృష్ణ పాల్గొన్నారు. - శంషాబాద్ రూరల్

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్తు హెచ్చరించారు. శనివారం ఔటర్‌రింగ్ రోడ్డుకు అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాకు యత్నించి భూమిని చదును చేయగా, విషయం తెలుసుకున్న తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందికి పంపించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయించారు. బోర్డు తొలగించిన భూమిని చదును చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. - శంషాబాద్ రూరల్

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మంచాల, అక్టోబర్ 19: మంచాల మండలం అస్మత్‌పూర్ గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మమ్మకు రూ.60వేలు, ఉత్తరపల్లి వెంకటేశ్‌కు రూ. 19వేల దవాఖాన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, శివ, చంద్రయ్య, శ్రీనివాస్, భాషా, సుందరయ్య, బాలయ్య, బుగ్గయ్య పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

మంచాల, అక్టోబర్ 19: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని మంచాల ఎంఈవో రాందాస్ అన్నారు. శనివారం మంచాల మండలం రంగాపూర్, మంచాల ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ప్రతి రోజూ తప్పనిసరిగా పాఠశాలలకు విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయులు శ్రీదేవి, గోపాల్, రమేశ్, సీఆర్‌పీలు జగదీశ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 19 : చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. శనివారం వెంకట సాయి డెవలపర్స్ వారు రూ.3 లక్షల 16 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, నాయకులు బుచ్చప్ప, వరుణ్ రెడ్డి, వినోద్‌కుమార్, బాబు, రాములు, కొమురయ్య, రవికుమార్, అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాతలు

సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన నల్లచెరువు గ్రామస్తులు

మాడ్గుల, అక్టోబర్19: మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ లేక కరెంట్ కోతలు ఉన్నాయని, నల్లచెరువు నుంచి అజిలాపూర్ గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని, పెద్దవాగుపై వంతెన నిర్మించాలంటూ శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి 25 కేవీర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసినట్లు వారు తెలిపారు. గ్రామానికి చెందిన ఎమ్మె పర్వతాలుకు మంజూరైన రూ.37,500 సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్, జంగయ్య, వెంకట్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, పాల్గొన్నారు.

హామీల అమల్లో సర్కార్ విఫలం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్

కడ్తాల్, అక్టోబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో పరమేశ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ హామీల అమలులో విఫలమైందన్నారు. పింఛన్ రూ.4 వేలు, కల్యాణలక్ష్మి తులం బంగారం, రైతుభరోసా, రుణమాఫీ పథకాలను ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. అదే విధంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

నిరసన కార్యక్రమానికి తరలిరావాలి... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాను ఎగ్గొట్టడాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు తరలిరావాలని పరమేశ్ కోరారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ, మహేశ్‌యాదవ్, పాండు, రాజు, యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, వెంకటేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు లోకేశ్‌నాయక్, భారతమ్మనర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీలు ప్రియారమేశ్, మంజులాచంద్రమౌళి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నర్సింహ, బాలకృష్ణ, నాయకులు శ్రీను, పంతూనాయక్, లింగం, రమేశ్, మహేశ్, శ్రీను, పవన్, గోపాల్, లక్ష్మయ్య, నరేశ్, యాదయ్య, శ్రీను, రాజు, కృష్ణ, నర్సింహ, వినోద్, సాబేర్, అంజి, ప్రేమ్, ప్రశాంత్, భీమ్‌లాల్, గణేశ్, పాండు, చందర్, వెంకటేశ్, సూర్య, భాస్కర్, సాయి, దేవూలా, రమేశ్, మల్లేశ్, సైదులు, జగన్, సాయిలు, కుమార్‌గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

ఆదిబట్ల, అక్టోబర్ 19: ఆదిబట్ల మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 13వ వార్డు, 14వ వార్డుల్లో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.65 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. దశలవారీగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఇప్పటికే ప్రతి వార్డుకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య, అర్చన, మాజీ జడ్పీటీసీ ఐలయ్య, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్‌రాజ్, బొంగ్లూర్ మాజీ సర్పంచ్ గణేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ, డీఈ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయొద్దు..

అవగాహన సమావేశంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నిర్వాహకులు

శంషాబాద్ రూరల్ : బాల్య వివాహాలు చేయొద్దని, అవగాహన కలిగి ప్రజలందరూ సహకరించాలని బాల్య వివాహాల నిర్మూలన రంగారెడ్డి జిల్లా కో – ఆర్డినేటర్ మాధవీరెడ్డి కోరారు. శనివారం శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆశ్రిత ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాధవీరెడ్డి మాట్లాడుతూ.. బాల్య వివాహాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు బాలలతో పని చేయించడంతో వారి ఎదుగుదల పూర్తిగా ఆగిపోతుందని చిన్నపిల్లలు అనారోగ్యం పాలైతారని వివరించారు. శంషాబాద్ పట్టణంలో చిన్నపిల్లలను ఎవ్వరైనా పనిలో పెట్టుకుంటే పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు,